




# కిచిడీ

మనోరమ, సురేఖ మంచి ప్రాణస్నేహితులు. వారిద్దరూ ఒకే కాలేజీలో హోమ్‌సైన్సు బి.ఎస్‌సి. చదువుతున్నారు. వారిద్దరూ క్లాస్‌మేట్స్ గాక బెంచిమేట్స్ కూడా.

రోజూ ఒకరినొకరు చూసుకోకుండా ఉండలేరు. ఆదివారాలు ఇద్దరూ కలిసి ఎలా కలుసుకోవాలో నిర్ణయించుకున్నారు. వారి ఒప్పందం ప్రకారం ఒక వారం మనోరమ సురేఖ ఇంటికి వెళితే, మరో వారం సురేఖ మనోరమ ఇంటికి వెళ్ళాలి.

ఆ రోజు ఆదివారం. మిత్రురాళ్ళ ఒప్పందం ప్రకారం మనోరమ సురేఖ ఇంటికి వెళ్ళాలి. మామూలుగానే మనోరమ ఉదయం తొమ్మిది గంటలకల్లా రెడీ అయి సురేఖ ఇంటికి ప్రయాణమైంది. ఆ రోజు ఉదయం నుంచీ వాన కురుస్తూనే వుంది. అలా వానలోనే మనోరమ సురేఖ ఇంటికి బయలుదేరింది. దాదాపుగా సురేఖ ఉండే పేటకు వచ్చింది. రెండు సందులు దాటి మూడో సందులోకి వెళితే సురేఖ ఇల్లు వస్తుంది. తొందరగా నడవబోయినదల్లా ఎదురుగా స్పీడుగా సైకిల్‌ని త్రొక్కుతూ వస్తున్న సురేఖ బాబాయిని చూసి ఆగిపోయింది. ఆయన ముఖంలో కంగారు. భయమూ రెండూ అధిక పాళ్ళలో కనిపించేసరికి ఆశ్చర్యపోయింది. ఆయన సురేఖను చూడగానే మరింత కంగారుపడినవాడై ప్రక్క సందులోకి దూసుకుపోయాడు. మనోరమ ఆలోచిస్తూ సురేఖ ఇంటి సందు మలుపు తిరిగబోయేంతలో ఒక పెద్దమనిషి మనోరమను "ఢీ" కొట్టబోయినంత పని చేశాడు. ఆయన సురేఖ మామయ్యగా మనోరమ గుర్తించింది. ఈయన కళ్ళల్లో భయం. కాళ్ళలో వణుకు అధికంగా ఉన్నాయి. ఆయన సురేఖను చూస్తూనే "వస్తున్నావా తల్లీ! వెళ్ళు" అని వడివడిగా వెళ్ళిపోయారు. సురేఖ మరి కొంచెం ఆశ్చర్యపోయి సురేఖ ఇంటి ...పులకు వచ్చింది. ఇంతలో ఒక జింగిరి ...డు సైకిల్ ఎక్కి టిటనస్ వచ్చిన ...డిలా వూగిపోతూ తొక్కుతున్నాడు. ...డినికూడా మనోరమ గుర్తించింది. వాడు సురేఖ తండ్రిగారి ఆఫీసు ప్యూను, కోటి. ...డు సురేఖను చూసి మరింత భయపడి ఒక్కసారి "అమ్మబాబోయ్" అని అరచి వేగంగా పోబోయి బురదలో పడి అమాంతంగా షేప్‌లేని రూపుదాల్చి సైకిల్ అక్కడే పారేసి పరుగు లంకించుకున్నాడు. ఇంతమంది కంగారుకు, భయానికి మనోరమ బోలెడు ఆశ్చర్యపోయి సురేఖ ఇంటి గేటు దాటి లోపలకు వచ్చింది. సురేఖ గుమ్మాన్ని ఆనుకొని కదిలి కదిలి నవ్వుతోంది.

"ఏమే సూరీ! ఏమైంది?" అంటూ ప్రశ్నించింది.

సురేఖ జవాబు ఇవ్వలేదు. మనోరమ కంగారు పడి ఇంటి లోపలకు వెళ్ళింది. లోపల సురేఖ నాన్నగారు నోటినిండా నీళ్ళు తీసుకొని వాష్‌బేసిన్‌లో పుక్కిలించి ఊస్తున్నారు. సురేఖ తల్లి కొంగు చాటు చేసుకొని నోటి నిండా నవ్వుతోంది.

"ఏం జరిగింది ఆంటీ?" అని ప్రశ్నించింది.

ఆమె మరింత నవ్వి ఏదో చెప్పబోయింది. ఇంతలో సురేఖ నాన్నగారు "ఆగు నేను చెబుతా! తల్లీ నువ్వు ముందు ఈ డైనింగ్‌హాల్ వదిలి డ్రాయింగ్ రూమ్‌కి పద." అన్నారు.

మనోరమ డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ప్రశ్నార్థకంగా చూసింది.

"ఇవ్వాళ ఆదివారం కదా తల్లీ! ఈరోజు ఉదయం ఊరునుంచి సురేఖ బాబాయి, మామయ్య వచ్చారు. వచ్చినవారు ఊరుకోరే- సురేఖను, ఆమె చదువును ఎగతాళి చేశారు. ఆమె రోషపడి వారికి తగినశాస్తి చెయ్యాలనుకొని వారికి తెలియకుండా వంటింట్లోదూరిఏదో వింతపదార్థంటిఫిన్‌గా తయారుచేసి వారిచేత తినిపించింది. అంతే వారు పెద్ద ఆఫీసర్‌లాగా చాలా పసుందని పరుగు లంకించుకున్నారు. ఇంతలో ఆఫీసు ప్యూను వస్తే "ఎవరూ తినకపోతే మా కోటిగాడు తింటాడని అంతా వాడికి పెట్టింది. వాడేమో మంచినీళ్ళు తెచ్చేలోపలే కాళ్ళకు చెప్పులేసుకోకుండానే పరుగు తీశాడు." పకపకా నవ్వింది మనోరమ.

"మీరూ టేస్ట్ చూశారా అంకుల్?" అంది.

"కొద్దిగా నోట్లో వేసుకుని భరించలేక పుక్కిలించి ఊసేశా" అన్నారు.

"ఏం పదార్థం?"అని మళ్ళా అడిగింది కుతూహలంగా.

"కిచిడీనే" అంటూ సురేఖ ప్లేటుతో ప్రత్యక్షమైంది.

మనోరమ ఒక్కసారిగా కెవ్వుమని అరిచి సురేఖ నాన్నగారి వెనుక దాగింది.

"ఓ ప్రాణ సఖీ నీకు కిచిడీ కాదే. అమ్మ చేసిన చెక్కలూ, సున్నుండలూ తెచ్చా. లేకపోతే హోమ్‌సైన్స్, వంటల చదువని వెక్కిరిస్తారా? అసలు హోమ్ సైన్స్ అంటే తెలియని వాళ్ళకి ఇది రోగం కుదిరించే మందు." అంది నవ్వుతూ.

మనోరమ ఓసారి ప్లేటు వంక చూసి ఊరే నోరు స్వాధీనంలోకి తెచ్చుకుంటూ ప్లేటు మీదకు ఉరికింది. ★

సిద్ధార్థ